# మధురస్మృతులు

మాసపత్రిక

పేజీలు : 16

ప్రత్యేక అనుబంధం

మే 2026



ఉత్తమ ఉపాధ్యాయురాలు

## శ్రీమతి నందిమళ్ళ సంజమ్మ పదవీ విరమణ..

విద్యాశాఖకు 42 వసంతాల సేవలు


ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము

# పర్సనల్ లుక్



1983



**పూర్తి పేరు :** శ్రీమతి నందిమళ్ళ సంజమ్మ
**పుట్టిన తేది:** 12.05.1965
**స్వస్థలం :** కొన్నూర్ గ్రామం, మదనాపురం, మండలం, వనపర్తి జిల్లా
**తల్లిదండ్రులు :** శ్రీమతి కొండమ్మ – కీ॥శే॥ నందిమళ్ళ కిష్టన్న
**విద్యార్హతలు :** ఎంఎ, ఎంఎడ్
**ఉద్యోగబాధ్యతలు :** స్కూల్ అసిస్టెంట్ (సోషల్), జిల్లా పరిషత్ పారుపల్లి హైస్కూల్, మహబూబ్‌నగర్
**భర్త పేరు :** టి.ఆంజనేయులు
రిటైర్డ్ సీనియర్ ఇంజినీయర్ అసిస్టెంట్ దూరదర్శన్
**వివాహం :** 15 మే 1985
**అత్తమామలు :** కీ॥శే॥ జానకమ్మ– కీ॥శే॥ టి.చంద్రప్ప
**కుటుంబం :**
**పెద్దకుమార్తె :** శ్రీమతి డా॥టి. హిమబిందు, పిహెచ్‌డి, ఎంటెక్
**అల్లుడు :** డా॥జె.అనిల్‌కుమార్ పీహెచ్‌డీ,ఎమ్మెస్సీ, మేనేజర్ ఆర్‌అండ్‌డి బయోలజికల్.ఇ
**మనుమరాలు :** చి॥అవిఘ్న, మనుమడు : చి॥ఆరుద్ర,
**చిన్న కుమార్తె :** డా॥టి.భవ్యశ్రీ బిడిఎస్, ఎంహెచ్‌ఎ,
**అల్లుడు :** డా॥కె.కృపేందర్, ఎం.డి
మనుమడు :చి॥కౌశిక్,
**కుమారుడు :** టి.అనికేత్, బిఈ,ఎంఎస్,
, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,
**కోడలు :** శ్రీమతి అనుభూతి బిటెక్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్
**ఇష్టదైవం**
శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ సంజీవరాయుడు
**అభిమానించే గురువు :** నాన్నగారు, అబ్దుల్ లతీఫ్ మ్యాథ్స్ టీచర్, మదనాపురం
భర్త ఆంజనేయులు
**ఇష్టమైన పర్యాటక ప్రాంతం:** మానస సరోవరం
**చేదు అనుభవం :** తండ్రి మరణం
**నచ్చిన సినిమా :** సిరివెన్నెల
**అభిమాన నటీనటులు :**
ఎన్టీఆర్, నాగేశ్వర్‌రావు, సావిత్రి, సౌందర్య
**ఆత్మీయ మిత్రులు :**
శ్రీమతి జయలక్ష్మమ్మ– లెక్చరర్ (రిటైర్డ్),
శ్రీమతి లక్ష్మీ మానస, స్కూల్ అసిస్టెంట్ (మాథ్స్)
**ఖాళీసమయాలలో :** ఆధ్యాత్మిక చింతన
**అభిమాన గాయకులు :**
ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సుశీలమ్మ
స్థిరనివాసం : మోనప్ప గుట్ట, మహబూబ్‌నగర్,
**ఫోన్ నెంబర్ :** 9490585720
**స్ఫూర్తిదాత :** తండ్రి, భర్త ప్రోత్సాహం

# ఉత్తమ ఉపాధ్యాయురాలు

# శ్రీమతి నందిమల్ల సంజమ్మ

# పదవీ విరమణ



## విద్యాశాఖకు 42 వసంతాల సేవలు

ఉన్నతమైన రైతు కుటుంబంలో జన్మించిన నందిమళ్ళ సంజమ్మ విద్యాశాఖకు 42 వసంతాలు సుదీర్ఘసేవలు అందించారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతలు చేపట్టిన శ్రీమతి సంజమ్మ జన్మనిచ్చిన తల్లిదండ్రుల నీడలో టీచర్ శిక్షణను పూర్తిచేసుకున్నారు. అనంతరం భర్త ప్రోత్సాహంతో పీజీ, ఎంఈడి శిక్షణను పొంది పోస్టుగ్రాడ్యుయేట్‌గా ఎదిగారు. ఈమె స్పెషల్ టీచర్‌గా ప్రభుత్వ ఉద్యోగాన్ని వివాహానికి ముందే సాధించుకొన్నారు. ఈ మేరకు స్పెషల్ టీచర్‌గా బాధ్యతలు చేపట్టిన ఈమె మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, హైస్కూల్స్‌లల్లో స్పెషల్ టీచర్, ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్, ఇంచార్జి హెడ్మాస్టర్‌గా ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించి అందరి ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఇందులో భాగంగానే తాను పనిచేసిన ప్రతీ పాఠశాలలో అందించిన ప్రతిభావంతమైన సేవలకు గాను మండల ఉత్తమ ఉపాధ్యాయురాలు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఇదే క్రమంలోనే పనిచేసిన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తనదైన బాధ్యతలను నిర్వహిస్తూ విద్యార్థులను పాఠ్యాంశాల్లోనే గాక సామాజిక, సంఘపరమైన కార్యక్రమాల్లోను తనదైన శైలిలో తీర్చిదిద్ది అందరికి ప్రీతిపాత్రులయ్యారు. తమ ముగ్గురు పిల్లలను ఉన్నత స్థాయి విద్యావంతులుగా తీర్చిదిద్ది తల్లిదండ్రుల బాధ్యతలను నెరవేర్చి ఆదర్శనీయులయ్యారు. ఇలా టీచర్‌గా, సంఘనేతగా, తల్లిగా ఉత్తమ సేవలందించి తేది.31.05.2026న మహబూబ్‌నగర్ జిల్లా పారుపల్లి జడ్పీహైస్కూల్‌లో పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా వారి జీవిత విశేషాలను ఈ సంచికలో అందిస్తున్నాము.




సర్వశిక్ష అభియాన్‌లో విజేతగా బహుమతి అందుకుంటున్న శ్రీమతి సంజమ్మ

## తల్లిదండ్రులు-కుటుంబం




అత్తమామలు -తల్లిదండ్రులతో..

స్కూల్ అసిస్టెంట్ నందిమళ్ళ సంజమ్మ వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో 1965 సంవత్సరం మే 12వ తేదీన జన్మించారు. వీరి తల్లిదండ్రులు శ్రీమతి కొండమ్మ కీ॥శే॥ నందిమళ్ళ కిష్టన్న. ఈ దంపతుల రెండవ కుమార్తె అయిన వీరికి ఇద్దరు సోదరీమణులతో పాటు ఒక సోదరుడు ఉన్నారు. వీరిలో అక్క శ్రీమతి వెంకటేశ్వరమ్మ గృహిణిగా స్థిరపడగా బావ పరశురాములు ఎమ్మార్వో గా పనిచేసి రిటైర్ అయ్యారు. తమ్ముడు శ్రీనివాసులు ఆర్టీసీలో సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తుండగా మరదలు శ్రీమతి తేజస్విని మలక్‌పేటలోని ప్రయివేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తున్నారు. చెల్లెలు మాధవి పిన్ స్కూల్‌లో అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తుంది. వీరి భర్త రాజేశ్వర్‌రావు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. శ్రీమతి సంజమ్మ తండ్రి కీ॥శే॥ నందిమళ్ల కిష్టన్న సివిల్ కాంట్రాక్టర్. వీరు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏ-1 కాంట్రాక్టర్ గా పేరు గడించారు. ప్రధానంగా శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యతతో కూడిన పనులు చేయించి అధికారుల మెప్పును పొందిన వీరు వారిచేత బహుమతులకు కూడా ఎంపికయ్యారు. అయితే తన బాధ్యతలను తాను నిర్వర్తించాలని వారి బహుమతులు తిరస్కరించిన వీ రు జీవితం చరమాంకంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఇంటి వద్దే స్థిరపడిపోయారు.



తల్లిదండ్రులతో...

## విద్యాభ్యాసం



స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి సంజమ్మ విద్యాభ్యాసం పూర్తిగా ఉస్మానియా యూని వర్సిటీ పరిధిలో జరిగింది. వీరు తమ స్వస్థలమైన కొన్నూరు గ్రామం మదనాపురం మండ లంలోని యూపీఎస్ ప్రైమరీ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం సమీపంలోని వనపర్తి రోడ్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ కు కాలినడకన వచ్చి 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు 1979 సంవత్సరంలో పూర్తి చేసుకోవడం జరిగింది. అలాగే కొత్తకోటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను 1982 సంవత్సరంలో పూర్తి చేసుకున్న అనంతరం మహబూబ్‌నగర్లోని ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థలో 1982-83 సంవత్సరం మధ్యకాలంలో టిటిసి శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఇదే అర్హతతో 1983 డిసెంబర్‌లో ప్రత్యేక డిఎస్సీ ద్వారా స్పెషల్ టీచర్ గా ఎంపికయ్యారు. అలాగే టీచర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూనే మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ కళాశాలలో 1985-87 సంవత్సరాల మధ్య కాలంలో బిఏ డిగ్రీని సాయం కళాశాల ద్వారా, 1991లో మెట్టుగడ్డలో బిఈడి శిక్షణను డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అభ్యసించారు. వీటితోపాటు 1995లో ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా ఎంఈడి శిక్షణను పొందిన వీరు 1996 సంవత్సరంలో ఎక్స్‌టర్నల్ విద్య ద్వారా ఎంఏ పూర్తి చేసుకొని పోస్ట్ గ్రాడ్యుయేట్‌గా ఎదిగారు.

## నాడు



1985లో..

## నేడు



2026లో..

# ఉన్నత విద్యలో కుటుంబం



స్కూల్ అసిస్టెంట్ సంజమ్మ వివాహం స్పెషల్ టీచర్‌గా పనిచేస్తున్న సమయంలో చిన్నచింతకుంట మండలం ఫరీద్‌పూర్ గ్రామ వాస్తవ్యులు శ్రీమతి జానమ్మ కీ॥శే॥టి. చంద్రప్ప దంపతుల కుమారుడు దూరదర్శన్‌లో ఇంజనీర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆంజనేయులుతో 1985 మే 15 తేదీన వివాహం జరిగింది. కాగా శ్రీమతి సంజమ్మ ఆంజనేయులు దంపతులకు ముగ్గురు సంతానం. వీరిలో ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె శ్రీమతి హిమబిందు ఈఈఈలో పిహెచ్‌డి పూర్తి చేసుకుని హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తున్నారు. అలాగే అల్లుడు జె.అనిల్ కుమార్ పీహెచ్‌డీ ఎంఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసుకుని బయోటెక్నాలజీ.ఇ సంస్థలో సైంటిస్ట్ గా విధి నిర్వహణలో ఉన్నారు. ఈ దంపతులకు చి॥ అవిఘ్న చి॥ ఆరుద్ర అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. అలాగే చిన్న కుమార్తె డాక్టర్ శ్రీమతి టి. భవ్యశ్రీ బి డి ఎస్, ఎంహెచ్ఏ విద్యను అభ్యసించి అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్‌లో బాధ్యతలు నిర్వహిస్తుండగా అల్లుడు డాక్టర్ కే.కృపేందర్ విదేశాలలో ఎం.డి. పూర్తిచేశారు.



దంపతుల ఏకైక కుమారుడు చి॥ కౌశిక్. వీరితోపాటు ఏకైక కుమారుడు టి.అనికేత్, బీటెక్, ఎంఎస్ పూర్తి చేసుకొని బెంగళూరులోని మావెనీర్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తుండగా బీటెక్ పూర్తి చేసుకున్న కోడలు శ్రీమతి అనుభూతి బెంగ ఊరులోని అమెజాన్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా బాధ్యతల్లో ఉన్నారు.



రవీంద్రభారతిలో మనవరాలి నృత్య ప్రదర్శన సందర్భంగా





కుమారుని వివాహం సందర్భంగా కుటుంబసభ్యులతో...



2008లో భూత్పూర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో..


1996లో ఉపాధ్యాయుల జిల్లా ఆటల పోటీల సందర్భంగా వాలీబాల్ పోటీలో ఫస్ట్ ప్రైస్ ఎంపి జితేందర్‌రెడ్డి గారితో అందుకుంటూ..


2009 పీఎస్ భూత్పూర్‌లో...


యూపిఎస్ అమిస్తాపూర్‌లో...


1995 సీపీఎస్ భూత్పూర్‌లో...


2009లో పీఎస్ భూత్పూర్‌లో వంటవారికి చీరల పంపిణీ



సీసీ కుంట పాఠశాలలో 2010 జనవరి సందర్భంగా సహచరులతో




అప్పటి పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడుతో భూత్పూర్ యూపిఎస్‌లో ఉపాధ్యాయ బృందం


2010 సీసీ కుంటలో....

## స్పెషల్ టీచర్‌గా 398 /- రూపాయల వేతనంతో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభం

టిటిసి శిక్షణను పూర్తి చేసుకున్న శ్రీమతి సంజమ్మ మహబూబ్‌నగర్‌నగర్ జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక డీఎస్సీ ద్వారా 1983లో స్పెషల్ టీచర్‌గా ఎంపికయ్యారు. ఆనాటి ప్రభుత్వం 398/- ప్రాతిపదికన టీచర్ల నియామకం జరిపింది. ఈ మేరకు వీరు 1984 జనవరి 17న ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 1986 వరకు స్పెషల్ టీచర్‌గా దాచకపల్లి, అమిస్తాపూర్, చిన్నదర్పల్లి గ్రామాల్లో పనిచేసి ఎస్‌జిటిగా పదోన్నతి పొందారు. దీంతో వీరు 1986 నుండి 1988 వరకు నవాబుపేట మండలం కిషన్ గూడలో 1988 నుండి 1996 వరకు భూత్పూర్ సిపిఎస్‌లో, 1996 నుండి 2003 వరకు అమిస్తాపూర్ యుపిఎస్‌లో, 2003 నుండి 2009 వరకు భూత్పూర్ యుపిఎస్‌లో బాధ్యతలు నిర్వహించారు. అయితే 2009లో ఇబ్రహీం బాద్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం 1ఫిబ్రవరి 2009లో వీరికి స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి లభించింది. దీంతో వీరు 2009 ఆగస్టు ఆరో తేదీ వరకు ఇబ్రహీంబాదులోనే బాధ్యతలు నిర్వర్తించి అనంతరం బదిలీపై చిన్నచింతకుంట హైస్కూల్ కు వెళ్లారు. అక్కడ 2009 ఆగస్టు 7వ తేదీ నుండి 2015 జూలై 26వ తేదీ వరకు చిన్నచింతకుంట హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. అనంతరం బదిలీపై కోయిలకొండ మండలం పారుపల్లి హైస్కూల్ కు వెళ్లి 2015 జూలై 27వ తేదీ నుండి 2026 మే 31వ తేదీ వరకు పనిచేసి ఇక్కడే పదవీ విరమణ చేస్తున్నారు.




జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేంద్రబోయి నుండి మరియు జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌గారి నుండి సన్మానం పొందుతూ..

# 42 వసంతాలు ఉద్యోగజీవితంలో అవార్డులు ప్రశంసలు

స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి సంజమ్మ విధినిర్వహణలో చూపిన ప్రతిభావంతమైన బాధ్యతలకు గాను ఆమె కలెక్టర్ తో పాటు మండల విద్యాధికారుల నుండి ఉత్తమ టీచర్‌గా అభినందనలు పొందారు. ముందుగా వీరు భూత్పూర్‌లో యూపిఎస్‌లో పనిచేస్తున్న సమయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై అప్పటి ఎంపీపీ, ఎంఈఓనుండి ప్రశంసా పత్రంతో పాటు ఉత్తమ టీచర్ అవార్డు తీసుకున్నారు. అలాగే 2025 సంవత్సరంలో గురుపూజోత్సవం రోజున జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఉత్తమ జిల్లా టీచర్ అవార్డును మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయంద్రబోయి నుండి సెప్టెంబర్ 5వ తేదీన అందుకున్నారు. వీటితోపాటు వీరు పని చేసిన ప్రతీ పాఠశాలలో ప్రజా ప్రతినిధులు సహచర ఉపాధ్యాయులు, మండల విద్యాధికారుల నుండి అభినందనలు పొందారు.

## ఆటల్లో అందెవేసిన చేయి...

కాగా వీరికి చిన్ననాటి నుండి ఆటలు అంటే ఎంతో ఇష్టం. అన్ని రకాల ఆటల్లో వీరు పాల్గొని ప్రతిభ చాటారు. ప్రధానంగా 1995-96 సంవత్సరంలో నిర్వహించిన మండల స్థాయి టీచర్ల ఆటల పోటీల్లో పాల్గొని కబడ్డీలో ప్రథమ బహుమతిని సాధించారు. మహబూబ్‌నగర్లో టిటిసి శిక్షణను పొందుతున్న సమయంలో వీరు రన్నింగ్ లో పాల్గొని సెకండ్ ప్రైజ్ సాధించారు అలాగే 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలలో కూడా పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. స్కూల్ స్థాయిలో కూడా వీరు ఖోఖో, కుర్చీలాట తాడు ఆట లాంటి అన్ని ఆటల్లో పాల్గొని బహుమతులను గెలుచుకొని క్రీడల్లో తన ప్రతిభను చాటుకుని మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు.

## పచ్చదనం పరిశుభ్రతపై మక్కువ

అలాగే వీరు విద్యార్థులకు సంబంధించి పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వీటిల్లో విద్యార్థులను భాగస్వాములను చేసారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఇదే విషయాన్ని పలు వేదికలపై ఉపన్యాసంద్వారా విశిష్టతను వివరించి అందరిని ఆకట్టుకున్నారు.

## భూత్పూర్ పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులుగా

వీరు భూత్పూర్‌లో పనిచేస్తున్న సమయంలో పిఆర్టియు సంఘానికి మండల శాఖ అధ్యక్షురాలుగా వ్యవహరించడం జరిగింది. అంతేగాక మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు భోజనానికి ముందు ఆవశ్యకతను వివరిస్తూ ఒక శ్లోకాన్ని విద్యార్థులకు ఇక్కడి నుండే నేర్పించడం భూత్పూర్ నుండి మొదలైంది. అంతేగాక విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్లేట్లల్లో వృధా చేయకుండా దాని ఆవశ్యకతను వివరించి చైతన్యపరిచారు. వీరు కిషన్ గూడా స్కూల్లో హెడ్మాస్టర్‌గా కూడా వ్యవహరించారు. 1986-88 సంవత్సరంలో భూత్పూర్ యుపిఎస్ లో ఇన్చార్జి హెడ్మాస్టర్‌గా పనిచేశారు. 2008 సంవత్సరంలో హెడ్మాస్టర్ గా పనిచేశారు. శాఖపరమైన అన్ని పరీక్షల్లోను ఉత్తీర్ణులైన వీరు అన్ని అర్హతలను కలిగి ఉన్నప్పటికీ లెక్చరర్ గా పదోన్నతి పొందకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.








యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ...



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిగా పురస్కారం పొందుతూ




## మంచి మనసు గల వ్యక్తి



సంజమ్మ టీచర్ కు మా మధ్య అక్క చెల్లెలు అనుబంధం కొనసాగుతోంది. ఆమె మంచి మనసు గల వ్యక్తి. సహనం ప్రేమ పరస్పర గౌరవం వంటి మంచి సుగుణాలు ఆమెలో ఉన్నాయి. విద్యార్థులతోనూ సహచరులతో తాను ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ అందరి మనసు గెలుచుకుంది. అలాంటి కలుపుగోలుతనం దయాగుణం సహనంతో ఆమె అందరికీ ఆదర్శంగా నిలిచింది. పదవీ విరమణ అనంతరం వారి భావి జీవితం ఆనందంగా కొనసాగాలని అభిలషిస్తూ...

**శ్రీమతి లక్ష్మీ మానస స్కూల్ అసిస్టెంట్ కోయిలకొండ జడ్పీ హైస్కూల్**

## జీవితం ఎలా నడిపించాలో ఓర్పుతో, విలువలతో మాకు నేర్పించారు.



“మా అమ్మ సంజమ్మ గారు ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా 42 సంవత్సరాల పాటు చేసిన సేవలు మా కుటుంబానికే కాదు, సమాజానికే గర్వకారణం.”నలభై రెండు సంవత్సరాల అంకితభావం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు; అది తరతరాలను తీర్చిదిద్దిన గొప్ప వారసత్వం. పాఠశాల టీచర్గా విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిన ఆమె సేవలు అమూల్యమైనవి. కాలానుగుణంగా వచ్చిన మార్పులు, సవాళ్లు, పాఠ్య ప్రణాళికల్లో వచ్చిన నవీకరణల మధ్య కూడా అమ్మ తరగతి గదిలో ధైర్యం, సహనం, దయలకు ప్రతీకగా నిలిచారు. ఆమె బోధన పుస్తకాలకే పరిమితం కాలేదు; జీవితం ఎలా నడిపించాలో ఓర్పుతో, విలువలతో మాకు నేర్పించారు. తరగతి గది బయట కూడా కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచిన ఆమె నిజమైన సూపర్ ఉమెన్. విద్యార్థుల పట్ల బాధ్యత, కుటుంబంపై ప్రేమ ఈ రెండింటినీ సమతుల్యం చేస్తూ అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఆమె లెక్కలేనన్ని జీవితాలను ప్రభావితం చేసి, తన పాఠశాల సమాజంపై చెరగని ముద్ర వేసినందుకు మేము ఎంతగానో గర్విస్తున్నాము. వేలాది మంది విద్యార్థులకు జ్ఞానం అందించి, ఆధునిక బోధనా పద్ధతులతో మార్గనిర్దేశం చేసిన ఆమె సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. మంచి ఉపాధ్యాయుడు కొవ్వొత్తి లాంటివాడు--ఇతరులకు దారి చూపడానికి తనను తాను దహించుకుంటాడు. అలా వెలుగునిచ్చిన మా అమ్మకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆమెకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన పదవీ విరమణ జీవితాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ..**--కూతురు, హిమబిందు**

## మాలో నువ్వు నింపిన ధైర్యం అపారమైనది.



“ప్రతి చోటా తానే ఉండలేక దేవుడు అమ్మను సృష్టించాడంటారు... నా వరకు ఆ దేవుడి రూపం నువ్వే అమ్మ.” నా ఊపిరి, నా దారి, నా స్ఫూర్తి... అన్నీ నువ్వే. ఎదురైన ప్రతి కష్టాన్ని చిరునవ్వుతో ఎదుర్కొన్న ధీరవనితవు నువ్వు. క్రమశిక్షణను ఆయుధంగా, అంకితభావాన్ని బలంగా మార్చుకుని జీవితంలో ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చని మాలో నువ్వు నింపిన ధైర్యం అపారమైనది. పుస్తకాలలోని పాఠాలు మాత్రమే కాదు, సమాజంలో గౌరవంగా ఎలా జీవించాలో ‘జీవిత పాఠాలు’ నేర్పిన గొప్ప ఉపాధ్యాయురాలివి. నీ త్యాగాల పునాదులపైనే మా ఈ స్థానం నిర్మితమైంది.నీ కడుపున పుట్టడం మా పూర్వజన్మ సుకృతం. నువ్వు మా అమ్మవైనందుకు మాకు అపారమైన గర్వం.

**ప్రేమతో... మీ కూతురు భవ్య**

## మంచి విలువలు, క్రమశిక్షణ నేర్పించారు.



"మా అమ్మ సంజమ్మ గారు 42 ఏళ్ల పాటు ఉపాధ్యాయురాలిగా సేవలందించడం మా కుటుంబానికి గర్వకారణం. వారు ఎంతోమంది విద్యార్థులకు దిశానిర్దేశం చేసి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దారు. విద్యార్థుల అభివృద్ధే తన ధ్యేయంగా భావించి, నిబద్ధతతో సేవలందించారు. ఇంట్లో కూడా ఆమె ఎప్పుడూ మా శ్రేయస్సునే కోరుకుంటూ, మాకు మంచి విలువలు, క్రమశిక్షణ నేర్పించారు. ఆమెను చూసి మేము ఎంతో నేర్చుకున్నాము, ఎంతో గర్వపడుతున్నాము. ఆమె దీవెనలు ఎల్లప్పుడూ మాపై ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. **- కుమారుడు టీ. అనికేత్**

## జీవితానికి బలమైన పునాది వేసిన మహానుభావురాలు.



నాకు చిన్నప్పటి నుండి చదువు చెప్పిన మీరు, నా జీవితానికి బలమైన పునాది వేసిన మహానుభావురాలు. మీరు చెప్పిన పాఠాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, జీవితం ఎలా నిర్మించుకోవాలో నేర్పించాయి. ఈ రోజు నేను కూడా ఒక గురువుగా నిలబడగలిగితే, అది మీ స్ఫూర్తి వల్లే. మీలాంటి గురువును చూసి ప్రేరణ పొందిన మేము, ఇప్పుడు విద్యను పంచే స్థాయికి చేరుకున్నాము అన్నది నాకు ఎంతో గర్వంగా ఉంది. మీరు మా జీవితాల్లో వెలుగునిచ్చిన దీపంలా ఎప్పటికీ నిలిచిపోతారు. మీరు అందించిన జ్ఞానం, విలువలు మా జీవితాల్లో ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయి. ఈ రోజు మీరు సేవలకు విరమణ పొందుతున్న సందర్భంగా, మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మీ భవిష్యత్ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మీ విద్యార్థి, **L. Srikanth S.A (social studies)**

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా మార్చిన మేడం



మా పాఠశాలలో మా పదవ తరగతిలో మా క్లాసులోకి వచ్చినటువంటి సంజమ్మ మేడం గారి ప్రభావం నాపై ఎంతో చూపింది ఆ సంవత్సరం జరిగిన వార్షిక పరీక్షలలో అన్ని సబ్జెక్టు లోపల మార్కులు తక్కువ వచ్చినప్పటికీ సాంఘిక శాస్త్రంలో 97 మార్కులతో మా పాఠశాలలోనే అత్యధికంగా మార్కుల పొందాను అది నా జీవితాన్ని మార్చేసి చివరికి నన్నే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా మార్చింది సంజమ్మ పేరులోనే ఉంది అమ్మతనం అలా మేడం క్లాసులోకి వచ్చిందంటే ఏదో తెలియని ఒక ఉద్వేగంతో తరగతి మొత్తం నిండిపోయేది ప్రతి గురువారం మేడం పంచి పెట్టే చాక్లెట్ల కోసం ఆత్రుతగా అసెంబ్లీలా ఎదురు చూసేవాళ్లం మా గురించి మా కుటుంబం గురించి హారతిస్తూ మమ్మల్ని ఆప్యాయతగా పలకరించే తీరే మేడం గారికి మమ్మల్ని ఎంతో దగ్గరగా చేసింది ఉపాధ్యాయ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను చూసినటువంటి మేడం గారి అనుభవంలో అందర్నీ గుర్తుపెట్టుకోలేరు కానీ అన్ని వందల మంది అన్ని వేలమంది విద్యార్థులలో మమ్మల్ని గుర్తుపెట్టుకుని పేరు పెట్టి పిలిచేటటువంటి చనువు మాకు మేడమ్ గారితో ఏర్పడడం నిజంగా మా అదృష్టం గడిచిన ఒక సంవత్సరమైనా పై చదువులు ప్రతి విషయంలోనూ సలహాలు సూచనలతో ఎప్పుడుఫోన్ చేసిన మాకు బాసటగా నిలిచారు మీరు అందించిన అమూల్యమైన సలహాలు సూచనలతో జీవితంలో స్థిరపడడానికి బాటలు మార్గం సుగమం చేశాయి ప్రభుత్వ బడులు అంటే నిర్లక్ష్యత ప్రదర్శించే ఉపాధ్యాయులు ఉన్న విద్యార్థులను ప్రేమతో ఆదరించి వారు చూపించే ఆప్యాయతతో జీవిత పర్యంతం గుర్తుపెట్టుకునేటువంటి ఉపాధ్యాయులు కొద్దిమంది మాత్రమే ఉంటారు అలాంటి వారిలో మేడమ్ గారితో మా విద్యార్థి జీవితం గడిచినందుకు నిజంగా మేము అదృష్టవంతులం. **ఇట్లు మీ పూర్వపు విద్యార్థి, ఎం మహేష్ , డీసీఇ, ఎం.ఏ.బిఇడి, ఎం.ఎల్.ఐ.ఎస్ఇ, సీసీకుంట**

## గురువు చూపిన మార్గమే మా జీవితానికి దిక్సూచి"

భూత్పూర్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుకున్న రోజులలో ఉపాధ్యాయురాలు సంజమ్మ గారితో ఏర్పడిన అనుబంధం నా జీవితంలో చిరస్మరణీయం. పేద విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని ఆమె చేసిన కృషి అమూల్యం. చదువే మన భవిష్యత్తుకు బాట వేస్తుందని మాకు బోధిస్తూ, విద్య పట్ల ఆసక్తిని పెంపొందించారు. చిన్న వారమైన మాకు సరైన అవగాహన లేకపోయినా, ఆమె చూపిన క్రమశిక్షణ, కఠినతతో కూడిన ప్రేమాభిమానాలు మమ్మల్ని సరైన దారిలో నడిపించాయి. ఆమెపై ఉన్న గౌరవం, కొంత భయం మాకు పాఠశాలపై నిబద్ధతను పెంచి, చదువులో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలిచాయి. ఆమె ప్రోత్సాహంతోనే నేను ఐటీఐ వరకు చదువును కొనసాగించగలిగాను. అనంతరం ఆమెతో దూరం కావడం వల్ల మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడంలో కొంత వెనుకబడ్డానని భావిస్తున్నాను. అయినప్పటికీ, ఆమె బోధించిన విలువలు, మాటలు నేటికీ నా జీవితానికి మార్గదర్శకంగా నిలిచాయి. ప్రస్తుతం నేను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ, నా పిల్లలకు కూడా చదువు పట్ల శ్రద్ధ కలిగించి, ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నాను. ఇది అంతా సంజమ్మ గారు చూపిన మార్గం ఫలితమే. ఇలాంటి మహనీయ గురువును పొందడం నా అదృష్టంగా భావిస్తూ, ఆమె పదవీ విరమణ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆమె సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయి. **-- బి. శంకర్, డ్రైవర్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్**

## మా మార్గదర్శకురాలు



మేము 5వ తరగతి చదువుతున్న సమయంలో అమిస్తాపూర్ పాఠశాలకు సంజమ్మ మేడం గారు వచ్చారు. మేడం గారు మాతో ఎంతో చక్కగా మాట్లాడుతూ సైన్స్ పాఠాలను మాకిష్ట పూర్తిగా బోధించారు. గురువు అంటే ఒక అమ్మలా మాకు ప్రతిరోజు పాఠాలతోపాటు వివరిస్తూ మార్గదర్శనం చేశారు. విద్యతోపాటు క్రీడా స్ఫూర్తిని కూడా ఆమె మాలో కలిగించారు. సంజమ్మ మేడం గారు అంటే మాకు ఎంతో ఇష్టం ప్రేమ కూడా. ఆమెతో ఏర్పడిన స్నేహం 10 వ తరగతి వరకు కూడా కొనసాగి అక్కడే ఉంటే బాగుండేది అనిపించింది. మాకు విద్యాబుద్ధులు అందించిన మేడం గారు నా దైనందిన జీవితంలో చాలాసార్లు గుర్తుకు వస్తుంటారు. వారి మాటలు జ్ఞాపకం వస్తుంటాయి. వారి మార్గదర్శనం వల్లే రెవెన్యూ శాఖలో స్థిరపడ్డాను. ఆమె రుణం ఎలా తీర్చుకోవాలో ఇప్పటికి తెలియడం లేదు. నా చిన్నతనం నుంచి నా జీవితానికి బలమైన పునాది వేసిన మహానుబావురాలు. ఉన్నతమైన జీవితాన్ని అందించిన శ్రీమతి సంజమ్మ మేడం గారికి వారు అందించిన జ్ఞానం విలువలు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయని తెలియజేస్తూ పదవి విరమణ సందర్భంగా వారి భావి జీవితం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాను.

**ఎం సుజాత జిపిఓ , రెవిన్యూ డిపార్ట్మెంట్ అర్బన్ మండలం, మహబూబ్‌నగర్**

## శిష్యుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించే ఆదర్శనీయులు



సంజమ్మ మేడం గారు అంటే మాకు ఎంతో ప్రేమ అదే సమయంలో భయం కూడా, అయితే చదవని వాళ్లకు మాత్రమే భయం ఉండేది. ఏడవ తరగతిలో ప్రవేశం పొందిన సమయంలో మా క్లాస్ టీచర్ గా సంజమ్మ మేడం గారు ఉండేవారు. ఆమె ప్రతినిత్యం తరగతి గదికి ప్రసాదాన్ని కూడా తీసుకువస్తూ అందరికీ పంచి పెడుతూ బాగా చదువుకోవాలని ప్రేరేపించేవారు. తరగతి గదిలో పాఠాలు ఎలా చదవాలని విడమర్చి చెప్పేవారు. అందర్నీ మంచిగా చూసుకునేది తప్పులు చేసిన వారికి కూడా శిక్ష ఇస్తూ సరిచేసి వారికి తర్ఫీదు ఇచ్చారు. మా పాఠశాలను వదిలి ఐదు ఏండ్లు గడిచిపోయింది. మా గురువు సంజమ్మ మేడం గారికి మంచి పేరు తీసుకురావడంలో మేమెంతో కృషి చేస్తున్నాము. వారికి మేము ఎంతో రుణపడి ఉన్నాను. పదవీ విరమణ అనంతరం మేడం గారు



ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కోరుకుంటూ వారికి నా పాదాభివందనాలు సమర్పిస్తున్నాను.

**-బి విష్ణువర్ధన్ , ఇండియన్ ఆర్మీ , ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజినీరింగ్ పారుపల్లి గ్రామం**

## సంజ వేళ

ఆంజనేయుడి అనుగ్రహంతో
హిమము బిందువులా జాలువారగ
అనితర సాధ్యంగా
అవిఘ్నమస్తు అంటూ ఆరుద్రుడు
భవ్యమైన కృపతో ,
కౌశికుడు ఎన్నో
అనుభూతులను
నందిమల్ల వంశానికి అందివ్వగా,
42 వసంతాల ఉద్యోగ ధర్మానికి,
ఉత్సాహంగా సేవలు అందించగ,
మీ భావి జీవితం సుఖసంతోషాలతో
ఆనందంగాఅలరారాలని కోరుకుంటూ,
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

**ఉషారాణి, ఎస్ఏ , తెలుగు రిటైర్డ్**

## మేడం స్ఫూర్తితోనే ఎదిగాం



పూజ్యులైన శ్రీమతి సంజమ్మ మేడం గారు మాకు 1995 నుండి ఇప్పటివరకు ఇప్పుడు కూడా తన పిల్లల లాగానే మాతో ప్రతి వారిని ఒక్కసారైనా మాట్లాడడం జరుగుతుంది ఫిఫ్త్ క్లాస్ సిక్స్ క్లాస్ సెవెంత్ క్లాస్‌లలో చాలా మాకు పాఠాలు చక్కగా బోధించి మంచిగా చదువు కొని జాబ్ చేసుకోవాలని చాలా బాగా చెప్తుండేది అదేవిధంగా మేము ఆచరించడం జరుగుతుంది క్లాసులలో నిమ్మ పులుసు గోలిని కూడా మాకు ప్రతిరోజు ఇచ్చేది మేడం చెప్పే మాటలు మేము కూడా బాగా చదువుకుని జాబు చేసుకోవాలని ఆశ ఉండేది అదే ఆశ నిర్మించుకోవడం జరిగింది మేడం గారి దయవల్లే ఉద్యోగం చేసుకుంటూ గడుపుతున్నాను. ఐకేపీ **CC**గా భూత్పూర్ మండలంలో పనిచేస్తున్నాను.

**బి.యాదమ్మ, ఐకేపీ డీఆర్‌డీఏ, భూత్పూర్ మండలం మహబూబ్‌నగర్ జిల్లా**

## మేడంతో ఎన్నో విలువైన విషయాలు నేర్చుకున్నాను.



ఈ రోజు నేను నా గౌరవనీయమైన ఉపాధ్యాయుల గురించి, ముఖ్యంగా శ్రీమతి సంజమ్మ మేడమ్ గారి గురించి కొన్ని మాటలు చెప్పాలనుకుంటున్నాను. శ్రీమతి సంజమ్మ మేడమ్ గారు 1995 సంవత్సరంలో ఉపాధ్యాయురాలిగా చేరారు. 1995 నుండి 1997 వరకు నేను ఆమె వద్ద విద్యార్థినిగా చదువుకొని ఎన్నో విలువైన విషయాలు నేర్చుకున్నాను. ఆమె చాలా దయగల, క్రమశిక్షణ కలిగిన మరియు శ్రద్ధగల ఉపాధ్యాయురాలు. ఆమె మాకు పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు మంచి నైతిక విలువలను కూడా నేర్పించారు. ఆమె ఎప్పుడూ విద్యార్థులు కష్టపడి చదవాలని, సానుకూల దృక్పథంతో ఉండాలని మరియు మంచి మనుషులుగా ఎదగాలని ప్రోత్సహించేవారు. ఆమె చెప్పిన మాటలు మరియు బోధనలు నన్ను ఎంతో ప్రేరేపించాయి. 1997 తర్వాత కొన్ని కుటుంబ సమస్యలు మరియు వ్యక్తిగత కారణాల వల్ల నేను నా చదువును మధ్యలో ఆపాల్సి వచ్చింది. నా విద్యలో చాలా పెద్ద విరామం వచ్చింది. ఒక దశలో నేను మళ్లీ చదువు కొనసాగించలేనేమో అనే నిరాశకు కూడా గురయ్యాను. అయితే, 2002లో నా ఉపాధ్యాయులు అయిన శ్రీమతి సంజమ్మ మేడమ్, శ్రీమతి శాంత మేడమ్ మరియు శ్రీవామన్ కుమార్ సర్ గారు ఇచ్చిన ప్రోత్సాహం, మార్గదర్శనం మరియు ప్రేరణ వల్ల నేను మళ్లీ చదువు ప్రారంభించే ఆత్మవిశ్వాసాన్ని పొందాను. వారి స్ఫూర్తితో నేను 10వ తరగతి పరీక్ష రాసి విజయవంతంగా ఉత్తీర్ణురాలిని అయ్యాను. ఆ తరువాత నా చదువును కొనసాగించి ఇంటర్మీడియట్ విద్యను కూడా విజయవంతంగా పూర్తి చేసాను. ఈ రోజు నేను భారతదేశపు పారామిలిటరీ దళంలో గర్వంగా సేవలందిస్తున్నాను. ఈ ఉద్యోగం కారణంగా నాకు అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మరియు న్యూ ఢిల్లీ వంటి అనేక ప్రదేశాలను సందర్శించే అవకాశం లభించింది. నా సేవా కాలంలో నేను ఎన్నో క్లిష్టమైన మరియు సవాలుతో కూడిన పరిస్థితులను ఎదుర్కొన్నాను. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ మరియు బీహార్‌లో నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహించాను. అలాంటి ప్రతి కఠిన పరిస్థితిలో కూడా నా ఉపాధ్యాయులు నేర్పిన ధైర్యం, ఆత్మవిశ్వాసం మరియు విలువలు నాకు బలాన్నిచ్చాయి. అవే నాకు నా విధిని నిబద్ధతతో నిర్వహించేందుకు సహాయపడ్డాయి.

ఇప్పటికీ నేను నా ఉపాధ్యాయులతో ఒక విద్యార్థినిగా నిరంతరం సంబంధంలోనే ఉంటూ, వారి ఆశీర్వాదాలు మరియు మార్గదర్శనం పొందుతూ ఉంటాను. వారి మాటలు నన్ను ఈ రోజుకూడా జీవితంలో ముందుకు సాగేందుకు ప్రేరేపిస్తూనే ఉన్నాయి. నా విజయానికి ప్రధాన కారణం నా ఉపాధ్యాయులు -- శ్రీమతి సంజమ్మ మేడమ్, శ్రీమతి శాంత మేడమ్ మరియు శ్రీ వామన్ కుమార్ సర్ గారు ఇచ్చిన సహాయం, మార్గదర్శనం, ప్రోత్సాహం మరియు స్ఫూర్తి. వారు నా జీవితాన్ని పూర్తిగా మార్చి, విద్య, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మరియు విజయానికి సరైన మార్గాన్ని చూపించారు. వారు నా కోసం చేసిన ప్రతి సహాయానికి నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిగా ఉంటాను. ధన్యవాదాలు.


**చంద్రకళ, సీనియర్ కానిస్టేబుల్,**
**(సీటీజీడీ), అమిస్తాపూర్.**

## ప్రియనేస్తమా!

మీ శేష జీవితం
ఆధ్యాత్మికంగా ఆత్మ
జ్ఞానసముపార్జనలో
ఉన్నతంగా ఎదుగుతూ అష్ట
యిశ్వర్యాలతో,
ఆనందోత్సాహాలతో
తులతూగాలని కోరే నీ
నేస్తం..

**ఎస్.నాగభూషణమ్మ,**
**(నాగమణి, రిటైర్డ్ టీచర్)**


## తేట గీతి.



ప్రథమ దర్శన ము మొదలు
పాతు కొనియు
స్నేహమొలకలు వృద్ధియై
నిల్చె నమ్మ
యెన్ని జన్మల బంధమో నెరుగ లేము
కాల మెప్పుడీ రీతిగా గడచిపోని
కందము తెలియని విషయా లెన్నియొ
తెలియగ గోరియు నడి గెడి దీక్షయె
గలదే కలివిడిగా నందరితో
కలసి మెలసివుందువమ్మ కలకాలమ్మూ
వద్దన కుండ స్తోత్రముల పట్టుగ నిష్ఠగ
నేర్చుకొందువే,
పెద్దల యందు గౌరవము
పిన్నల ప్రీతిగ
జుచుచుందువే ఒద్దిక మొప్ప
దానముల నోపిక తోడన
జేయుచుందువే
హద్దు నెరుంగకన్ సతము ధ్యానము
సల్పుచుందువే
ఆయు రారోగ్య సంపద లన్ని గూడి
శాంతి సౌభాగ్య ముల తోడ చల్ల గాను
శేష జీవిత మంతయు శ్రేష్ఠ ముగను
గలుగ దీవెన లెల్లను తెలుపు తున్న

**సి.హెచ్.జయలక్ష్మమ్మ యమ్.ఎ బి.ఇడి**
**విశ్రాంత ఉపన్యాసకురాలు**

## శుభాకాంక్షలు



గలగల ప్రవహించే సెలయేరు
చందమై
ఆప్యాయత నిండిన మాటలతో
అలరిస్తూ
అరవిరిసిన చిరునవ్వుల వదనంతో
అందరినీ ఆకట్టుకునే వ్యక్తిత్వం ఆమె స్వంతం

పవిత్ర ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి
ఓర్పు సహనాలకు మారుపేరుగా నిలిచి
సుదీర్ఘమైన పాఠశాల పయనంలో
ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది
భవితకు వెన్నెల వెలుగులద్దిన మార్గదర్శి

విధి నిర్వహణలో అంకితభావంతో
కర్తవ్య దీక్షతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి
నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమైన కర్తవ్యశీలి

మాటల్లో తొణికిసలాడే మమకారంతో
వెన్నుతట్టి ప్రోత్సహించే ఆత్మీయురాలు
నిష్కల్మష నిర్మలమైన వ్యక్తిత్వంతో
స్నేహ సుగంధాలను పంచే సహృదయురాలు

సంజమ్మ మేడం గారు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా భావి జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో,సుఖ శాంతులతో విలసిల్లాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలతో.... **పులి జమున**

**తెలుగు భాషోపాధ్యాయిని**
**జి.ప.ఉ.పాఠశాల, గార్లపహాడ్.**

## కల్మషం లేని వ్యక్తి టీచర్ సంజమ్మ



శ్రీమతి సంజమ్మ టీచర్ గారి తో నా అనుబంధం 37 సంవత్సరాలు క్రితం నాటిది. నా మొదటి నియామకం 1989 నుంచి ఇప్పటివరకు వారితో అనుబంధం కొనసాగుతూనే ఉంది. మేమిద్దరం సహ ఉద్యోగుల కంటే మిన్నగా అన్ని విషయాలను పంచుకునే ఆత్మీయులము. ఆమె గురించి చెప్పాలంటే ఏ కల్మషం లేని వ్యక్తి. నిర్మోహమాటంగా ఏ విషయాన్ని అయినా సూటిగా మాట్లాడేతత్వం. ఈ విషయంలో తాను నాకు బాగా నచ్చింది. ఆమె ఎప్పుడూ నవ్వుతూ గలగల పలకరించేది. మా స్నేహం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని దేవుని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. **ఎం లక్ష్మి (స్కూల్ అసిస్టెంట్ రిటైర్డ్ ), ఎం ఏ,బీఎస్సీ బీఎడ్**

## మంచి స్నేహితురాలు, స్ఫూర్తిదాత



శ్రీమతి సంజమ్మ టీచర్ నాకు మంచి స్నేహితురాలు. 2005 నుండి ఆమెతో నాకు పరిచయం ఏర్పడింది. భూత్పూర్ పాఠశాలలో మేమిద్దరం ఎస్జిటిలుగా కలిసి పని చేశాము. కల్మషం లేని వ్యక్తిత్వం కలిగి ఉండటంవల్లే ఆమెను నేను ఎంతో ఇష్టపడుతున్నాను. సంజమ్మ టీచర్ విద్యార్థులతో చాలా స్నేహంగా ఉంటుంది. వాళ్ల కోసం చాలా శ్రమిస్తుంది. ఆమె తన ఉద్యోగ జీవితంలో వృత్తికి అంకితమై పనిచేస్తుంది. ఆమెను చూసి నేను చాలా నేర్చుకున్నాను నాకు ఆమె స్ఫూర్తి..ఒక టీచర్ గా విద్యార్థులకు పాఠాలే కాకుండా వారితో స్నేహంగా ఉంటూ వారి మంచి చెడులను చక్కగా వివరిస్తుంటుంది. పేద విద్యార్థులకు చాలా సహాయ సహకారాలు అందించారు. వృత్తి పట్ల అంకితభావం ఉండే టీచర్ లాగా యాక్టివ్ గా పని చేస్తారని నాకు ఆమెతో పని చేసిన కాలంలో అర్థం అయింది. శ్రీమతి సంజ మ్మ టీచర్ పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా కొనసాగాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తూ..

**ఏ.శారద , ఎస్.ఏ, బీఎస్సీ బిఎడ్, జడ్పీహెచ్ఎస్, అన్నాసాగర్**

## బోధించిన విలువలు మాకు నిత్య స్ఫూర్తిగా నిలిచాయి.



అజ్ఞానం అనే అంధకారంలో తడబడుతున్న మానవ జీవితాలకు, తన అలుపెరుగని బోధనతో అక్షరాల వెలుగునిచ్చి, సార్థకమైన మార్గంలో నడిపించిన మా గురువు శ్రీమతి సంజమ్మ టీచర్ గారికి హృదయపూర్వక నమస్సులు." తరతరాల విద్యార్థుల జీవితాల్లో జ్ఞానదీపాన్ని వెలిగిస్తూ, వారి భవిష్యత్తును సుసంపన్నం చేసిన ఆమె సేవలు అమూల్యమైనవి. ఆమె చూపిన మార్గదర్శకత్వం, బోధించిన విలువలు మాకు నిత్య స్ఫూర్తిగా నిలిచాయి. ఇలాంటి మహనీయ గురువును పొందడం మా అదృష్టంగా భావిస్తూ, ఆమెకు మా వినమ్ర పదవీ విరమణ వందనాలు.

**- జగదీష్ దేవరకొండ, పోలీసు డిపార్ట్మెంట్**

**మహబూబ్ నగర్ జిల్లా**

## "నా గురువు సంజమ్మ టీచర్ గారికి పాదాభివందనాలు..."



టీచర్ గారు మాకు పాఠాలు చెప్పి 37 సంవత్సరాలు గడిచినా, ఈరోజు కూడా ఆమెను చూస్తే అదే గౌరవంతో కూడిన భయం కలుగుతుంది. ఆమె చూపిన క్రమశిక్షణ ఎంత కఠినంగా ఉండేదో మాకు బాగా తెలుసు. తప్పు చేస్తే శిక్ష తప్పదనే నిబద్ధతతో మమ్మల్ని సరిదిద్దారు. మేము విద్యార్థులుగా కొన్నిసార్లు కొట్లాడుకునే వాళ్లమే. కానీ టీచర్ గారి శిక్ష భయం వల్లే ఆ అలవాట్లను విడిచిపెట్టాము. ఆమె నేర్పిన క్రమశిక్షణే మమ్మల్ని మంచి మార్గంలో నడిపించి, మా జీవితాలకు బలమైన పునాది అయింది. ఈరోజు మేము మంచి స్థాయిలో ఉండటానికి కారణం మా గురువుగారు నేర్పిన విలువలే. ఆమెకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము. టీచర్ గారు పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ, మా గురువుగారికి హృదయపూర్వక పాదాభివందనాలు సమర్పిస్తున్నాను.

**జి. చంద్రకాంత్ , ఎస్ఎ సోషల్, భూత్పూర్**






## మా మార్గదర్శకులు శ్రీమతి సంధ్యమ్మ మేడం

**సం**జమ్మ మేడం గారు అంటే మాకు ఎంతో భయం. ఆ రోజంతా ఎలా గడుస్తుందో అని భయంగా గడిపే వాళ్ళం. కానీ వారు చెప్పే పాఠం అంటే మాకు అందరికీ చాలా ఇష్టం. సైన్స్ పాఠాలను ప్రయోగాలతో నేర్పిన విధానం ఇప్పటికీ మా మదిలో నిలిచిపోయాయి. గోడకుర్చీ వేయించి జవాబు నేర్చుకునే వరకు పైకి లేవకుండా ఉంచిన ఆనాటి వారి కఠిన నిర్ణయాలు మా జీవితాలలో మంచి క్రమశిక్షణతో ఉన్నతమైన స్థానాలకు చేరుకునేలా చేశాయి. వారు కొట్టే దెబ్బలకు భయపడి అప్పుడప్పుడు కోపం వచ్చినప్పటికీ మంచి మనసుతో మమ్మల్ని చేరదీసే అమృతం లాంటి వారి హృదయానికి మేము పరవశించేవాళ్ళం. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి భావి భారత పౌరులను తయారు చేయాలని దృఢ సంకల్పంతో మేడం గారు చూపిన ప్రేమానురాగాలకు శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియ చేస్తున్నాను. ఆనాడు మా అదృష్టానికి దొరికిన ఉపాధ్యాయ బృందం అందరూ మా పట్ల చూపిన ప్రేమ, అనురాగాలకు మేమంతా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాము. సంజమ్మ మేడం గారి సమయపాలన, నేర్పిన చదువు సంస్కారం మమ్మల్ని ఈరోజు ఉన్నతమైన స్థానంలో నిలబెట్టినందుకు మా జీవితాంతం వారికి ఋణపడి ఉంటాం. 1984 నుండి 1989 వరకు మూడవ తరగతి నుండి 7 వ తరగతి వరకు అమిస్తాపూర్ గ్రామంలో ని పాఠశాలలో చదివిన కాలమంతా వారు చూపిన మార్గం మా జీవితాలకు బంగారు బాటను చూయించింది. ఆనాడు వారు చేసిన కృషికి అంకితభావానికి శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తూ రిటైర్మెంట్ అయిన తర్వాత వారి శేష జీవితం ఆనందంగా మాలాంటి విద్యార్థులకు అనుభవాలను పంచుతూ పూర్తిస్థాయి సేవలందిస్తూ ఆనందంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

**మీ శిష్యుడు గద్దం సత్తయ్య**

**గెజిటెడ్ హెడ్మాస్టర్**
**జడ్పీహెచ్ఎస్ మణికొండ మండలం**
**మహబూబ్‌నగర్ స్వగ్రామం**
**అమిస్తాపురం భూత్పూర్ మండలం.**


ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము






ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము

# పదవీ విరమణ శుభాకాంక్షలు



**శ్రీమతి & శ్రీ తెలుగు సంజమ్మ - ఆంజనేయులు** Rtd. Sr.Engg.Asst. Doordarshan

స్కూల్ అసిస్టెంట్ (సోషల్), జిల్లా పరిషత్ హైస్కూల్, పారుపల్లి ,
కోయిలకొండ మండలం మహబూబ్‌నగర్ జిల్లా

42 వసంతాలు విద్యా శాఖలో అంకితభావంతో సేవలందించి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంసలు అందుకొని పదవీ విరమణ చేయుచున్న మా అమ్మ గారు **శ్రీమతి శ్రీ తెలుగు సంజమ్మ** గారికి ఇవే మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి భావి జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ..



**Aniketh Telugu - Anubhooti paliwal**

Software Engineer @ MavenirM.S. Electrical Engineering, Michigan Technological University B.Tech Electronics & Communications, BITS Pilani

Software Engineer @ Amazon
B.Tech Computer Science, Delhi University



**DR.ANIL KUMAR.J - DR.HIMABINDU.T**

Ph.D, M.Sc(BioTechnology), Manager, R&D, Biological.E

Ph.D M.Tech, Assistant Professor

**AVIGHNA.J, AARUDHRA.J**



**DR KRUPENDER KARNAM - DR BHAVYA SRI T**

(MD-AIMU) (BDS, MHA)

**KAUSHIK KARNAM**

Printed and Published by K.Bhasker Rao on behalf of Sreeja Sree Publications, K.Bhasker Rao and Printed at Shreya Sree Printers, H.No: 1-3-129, Rajendra Nagar, Mahabubnagar, T.S. - 509001., and published at H.No: 1-3-129, Rajendra Nagar, Mahabubnagar, T.S.- 509001. Editor : K.Bhasker Rao. Cell: 9848997085. RNI NO.APTEL/2006/18472